తెలుగు

# సరళ భారతి

8వ తరగతి



# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష, ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్థత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

# సంప్రదాయ ఆటలు– ప్రాముఖ్యత


మహారాష్ట్ర మరియు తెలుగు రాష్ట్రాల ఆచార వ్యవవహారాలలో, సంస్కృతీ సంప్రదాయాలలో, ఆటపాటలలో పెక్కు సామ్యాలు కలవు. ఈ పుస్తకం మహారాష్ట్రలో తెలుగు భాషనభ్యసించుచున్న విద్యార్థులకై ఉద్దేశింపబడినది. అందువలన ఈ రాష్ట్రాల ఆటపాటల మేళవింపుకు ప్రతీకగా ఇరుప్రాంతాలలో ప్రచారం పొందిన నాలుగు స్తంభాలాట (మరాఠీలో ఖాంబ్ ఖాంబ్ ఖంబోలి), చెమ్మచెక్క (జిమ్మ), ఒప్పులకుప్ప (ఫుగడి), అచ్చనగాయలు (సాగర్‌గోటి), వామన గుంటలు, బిళ్ళంగోడు (విటీదాండూ), ఎదరమేల (లగోరి), కళ్ళగంతలాట (అంధళీ కొశింబీర్) ఆటలను ఇరుప్రాంతాలకు చెందిన పిల్లలు కలిసిమెలసి ఆడుకొంటున్నట్లు అట్టల మీద మరియు లోపల చిత్రములు చిత్రించబడ్డాయి.



ఈ భారతీయ సంప్రదాయఆటలు కేవలం ఆటలు మాత్రమే కావు. ఇవి మనోరంజనంతోపాటు శారీరక వ్యాయామాన్ని, తద్వారా ఆరోగ్యాన్ని సమకూరుస్తాయి. పరిశీలనాశక్తి, తార్కికశక్తి, వ్యూహరచన, ఏకాగ్రత, లక్ష్యసాధన (గురిచూడడం), గణిత నైపుణ్యాలకు పదునుపెట్టడమేగాక 'కంటి–చేతి' సమన్వయం వంటి మానసిక చలనాత్మక నైపుణ్యాలను (Psychomotor skills) కూడా అభివృద్ధిపరుస్తాయి. ఈ ఆటలు అధ్యయన ఉపకరణాలుగా ఉపయోగపడటమేగాక **'గెలుపు–ఓటమి'**లను సమానంగా స్వీకరించే స్థిరత్వాన్ని, ఇంద్రియజ్ఞానాన్ని కూడా పెంపొందిస్తాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ ఆటలు ఆడేవారికి, చూచేవారికి కూడా ఆనందాన్ని, ఆహ్లాదాన్ని చేకూర్చుతాయనడంలో ఎట్టి సందేహం లేదు. వీటిని అన్ని వయస్సులవారు ఆడి ఆనందించవచ్చును.

ఈ ఆటలు ఆడటానికి ప్రత్యేకించి పరికరాలు కొనవలసిన అవసరం లేదు. పర్యావరణానికి హాని కలిగించని, సర్వసాధారణంగా లభ్యమయ్యే వస్తువులను (రాళ్ళు, గింజలు, పెంకులు, కర్రలు మొ.వి) సునాయాసంగా సమకూర్చుకొని ఆడవచ్చు. కాని, ఇంతటి ప్రాముఖ్యతగల ఈ ఆటలను ప్రస్తుత కాలంలో పిల్లలు ఆడడం లేదు. కేవలం మొబైల్ మొదలగు సాంకేతిక ఉపకరణాలకు పరిమితమై స్థూలకాయం వంటి ఆరోగ్య సమస్యలకు గురి అవుతున్నారు. కావున ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారు చిన్నతనంలో ఆడుకొని, ఆనందించిన ఈ ఆటలను గురించి, వివరించి ప్రోత్సహించగలరు.

ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య: అభ్యాస్-2116/(ప్ర.క్ర. 43/16) ఎస్‌డీ-4 తేది 25.4.2016 ప్రకారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేది 29.12.2017 రోజు సమావేశంలో ఈ పాఠ్యపుస్తకమును 2018-19 విద్యాసంవత్సరం నుంచి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.



## తెలుగు

# సరళ భారతి

## 8వ తరగతి

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

I7SL77

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకం మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : 2018
పునర్ముద్రణ: 2021

©మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును ఉటంకించుటగాని లేదా పునర్ముద్రించుటగాని చేయరాదు.



**Telugu Language committee**

Smt. B. Sarada, Chair Person
Smt. T. Suseela, Member
Smt. M. Vidya Benerji, Member
Smt. K. Anuradha, Member
Sri. B. Vijayabhaskar Reddy, Member
Dr. Smt. Thulasi Bharat Bhushan, Member-Secretary

**తెలుగు భాషా సమితి :**

శ్రీమతి భమిడిపాటి శారద- అధ్యక్షులు
శ్రీమతి టి. సుశీల- సభ్యులు
శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ- సభ్యులు
శ్రీమతి కె. అనూరాధ- సభ్యులు
శ్రీ భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి- సభ్యులు
డా॥ శ్రీమతి తులసీ భారత్ భూషణ్, సభ్య-కార్యదర్శి



**Coordination**

Dr. Smt. Thulasi Bharat Bhushan
Special Officer, Telugu

**ప్రధాన సమన్వయకులు**

డా॥ శ్రీమతి తులసీ భారత్ భూషణ్,
విశేషాధికారిణి- తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

**Cover**

Sri Yashvant Deshmukh

**Illustrations**

Sri Bhatu Bagale, Sri Ganduri Srinivas,
Sri Yashvant Deshmukh

**ముఖచిత్రం:**

శ్రీ యశ్వంత్ దేశ్‌ముఖ్

**చిత్రములు:**

శ్రీ భటు బాగలే
శ్రీ గండూరి శ్రీనివాస్
శ్రీ యశ్వంత్ దేశ్‌ముఖ్





**Telugu Language**

Smt. V. Rajeshwari
Sri. K. Y. Kondanna
Smt A.S. Yadav
Smt. Laxmi Prasad Chalasani
Sri Rajkumar Mutyalvar
Sri Mallesham Krishnahari Bethi

**తెలుగు భాషా అధ్యయన మండలి**

శ్రీమతి వి. రాజేశ్వరి
శ్రీ కె.వై. కొండన్న
శ్రీమతి ఎ. ఎస్. యాదవ్
శ్రీమతి లక్ష్మీ ప్రసాద్ చలసాని
శ్రీ రాజ్‌కుమార్ ముత్యాల్‌వార్
శ్రీ మల్లేశం కృష్ణహరి బేతి

**Publisher**

Sri Vivek Uttam Gosavi
Controller

**ప్రకాశకులు**

శ్రీ వివేక్ ఉత్తం గోసావి
నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ,
ప్రభాదేవి, ముంబయి-25

**Type Setting**

Quintex, Mumabi

**అక్షరకూర్పు**

క్వింటెక్స్, ముంబయి

**Production**

Sri Sachchitanand Afle
Chief production officer
Sri Sandip Ajgaonkar
Production officer

**నిర్మితి :**

శ్రీ సచ్చితానంద అఫ్లే
ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ సందీప్ అజ్‌గావ్‌కర్
నిర్మితి అధికారి



Paper: 70 GSM Creamwave
కాగితము :
Print Order No. N/PB/2021-22/QTY.
ముద్రణాదేశము :
Printer : -M/s
ముద్రణ :

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

ప్రియమైన విద్యార్థి మిత్రులారా!

మీ అందరికి 8వ తరగతిలోకి స్వాగతం. మహారాష్ట్రలో ఉంటూ తెలుగు భాషను అభ్యసిస్తున్న మీ కొరకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఈ పుస్తకం రూపొందింపబడినది. చక్కని పాఠ్యాంశాలు, చిత్రాలతో ఆకర్షణీయంగా తయారు చేయబడిన ఈ 8వ తరగతి 'సరళ భారతి' పాఠ్యపుస్తకమును మీకందించుచున్నందులకు మిక్కిలి ఆనందించుచున్నాము.

ఈ పుస్తకం తెలుగు భాషను సులభంగా అవగతం చేసుకుంటూ, భాషను పటిష్టం చేసుకోవడానికి, నిత్య జీవితంలో శ్రవణ, భాషణ-సంభాషణ, పఠన, లేఖనాలకు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రభావవంతంగా ఉపయోగించుటకు వీలుగా తయారుచేయబడినది. కావున మహారాష్ట్రలో ఉంటూ కూడా తెలుగు భాషను అభ్యసించే చక్కని అవకాశాన్ని మక్కువతో అందిపుచ్చుకున్న మీకు ఈ పుస్తకం ఖచ్చితంగా ఉపయోగపడగలదని భావిస్తున్నాము. ఈ పాఠ్యపుస్తకంలోని 'వినండి-సంభాషించండి', 'చదవండి-ఆలోచించండి-రాయండి' 'అల్లికలు', 'కృత్యాలు' మొదలగునవి ఆహ్లాదకరంగా ఉండి భాషాభివృద్ధిని, భాషా కౌశల్యాల ప్రాప్తిని కలిగించే విధంగా తీర్చిదిద్దబడ్డాయి. అంతేగాక దీక్షా యాప్ ద్వారా, క్యు.ఆర్. కోడ్ మూలంగా ప్రతి పాఠానికి సంబంధించిన అదనపు ఉపయుక్త దృశ్య-శ్రవణ సాహిత్యం లభిస్తుంది. అది మీ అధ్యయనానికి తప్పక ఉపయోగపడగలదు.

ఈ పాఠ్యపుస్తకాన్ని ఆనందంగా అభ్యసించండి. దీనిని గురించిన మీ భావనలు, అభిప్రాయాలను మాకు తెలియజేయండి. మీ అందరికి శుభాభినందనలు.

(డా॥ సునిల్ మగర్)

**సంచాలకులు**

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి

మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-4

స్థలం : పుణె

తేది : 18 ఏప్రిల్ 2018, అక్షయ తృతీయ

భారతీయ సౌరమాన:

28 చైత్రం 1940.

# భాషావిషయ అధ్యయన ఫలితాలు– 8వ తరగతి (తెలుగు–సంయుక్త భాష)

## అధ్యయన–అధ్యాపన ప్రక్రియ

**విద్యార్థులందరికి(విభిన్నంగాసమర్థులైన పిల్లలతో సహా) వ్యక్తిగతంగా, జట్టులలో కృత్యాలు చేయు అవకాశం, ప్రోత్సాహం లభించుటకు**

- తమ భాషలో మాట్లాడుటకు, చర్చించుటకు అలాగే విశ్లేషించుటకు అవకాశం ఇవ్వాలి.
- ఏదేని విషయాన్ని అర్థం చేసుకొనునపుడు ప్రత్యక్ష జీవనంతో అన్వయించుటకు అవకాశం ఇవ్వాలి.
- ఉపయోగించెడి భాషలోని సూక్ష్మభేదాలను గురించి చర్చించుటకు అవకాశం ఇవ్వాలి.
- జట్టులలో కృత్యాలు చేయునపుడు ఒకరి పనుల గురించి మరొకరు చర్చించుట, అభిప్రాయాలను ఇచ్చి – పుచ్చుకొనుట, ప్రశ్నలు అడుగుటకు స్వేచ్ఛనివ్వాలి.
- తమ పరిసరాలు, కాలం మరియు సమాజంతో సంబంధం కల్గిన వివిధ సాహిత్యాలను చదువుటకు మరియు వాటిని గూర్చి చర్చించుటకు అవకాశం కల్పించాలి.
- తమ భాషను చదువునపుడు, రాయునపుడు సందర్భంలోని క్రియలు కూడా ఏర్పాటు చేయాలి. ఉదా. పదక్రీడలు, కవితలు, గేయాలు, హాస్యం, లేఖ, గడినుడి మొదలగునవి.
- క్రియాశీలంగా, జాగరూకతగా తయారుచేసిన సాహిత్యం (ఉదా–వార్తాపత్రికలు, సినిమాలు, దృశ్య–శ్రవణ (ఆడియో – వీడియో) సాహిత్యాలు చూచుటకు, వినుటకు, చదువుటకు, రాయుటకు అవకాశం ఇవ్వాలి.
- ఊహాశక్తి మరియు సృజనశీలతను అభివృద్ధి పరచుటకు అభినయం, మూకాభినయం, కవితలు, సృజనాత్మకలేఖనం, వివిధ సంభాషణలు ఏర్పాటు చేయాలి.
- గోడపత్రికలను (వాల్ పోస్టర్) తయారు చేయుటకు ప్రోత్సహించాలి.

## అధ్యయన ఫలితాలు

**అధ్యయనార్థి/విద్యార్థి**

08.LN.01 వివిధ విషయాలకు సంబంధించిన వివిధ రకాల సాహిత్యం చదివి చర్చిస్తారు. ఉదా– పాఠ్యపుస్తకంలోని ఏదేని పక్షులకు సంబంధించిన వివరాలు చదివి, పక్షులకు సంబంధించి రాసిన పుస్తకాలు చదువుతారు మరియు చర్చిస్తారు.

08.LN.02 తెలుగు భాషలోని వివిధ రకాల సాహిత్యం (వార్తాపత్రికలు, మాస పత్రికలు, కథలు, ఇంటర్‌నెట్‌లో లభించే సాహిత్యం) అవగాహన పూర్వకంగా చదివి ఆ విషయాన్ని గూర్చి అందులోని సామాజిక విలువల గూర్చి మౌఖిక లిఖిత రూపంలో ప్రతిస్పందన వ్యక్తపరుస్తారు.

08.LN.03 చదివిన సాహిత్యం గురించి తమ ఇష్టాయిష్టాలు, అభిప్రాయం, నిర్ధారణలను ఆలోచించి, అధిక అవగాహన కొరకు ప్రశ్నలు అడుగుతారు. చర్చిస్తారు.

08.LN.04 తమ పరిసరాలలోని వివిధ మాండలికాల జానపదకథలు, జానపదగేయాలు మొదలగు వాటి గురించిన సమాచారం చెబుతారు.

08.LN.05 అపరిచితమైన అంశాలు మరియు పరిస్థితులను ఊహిస్తారు. వాటి గురించి మనసులో కలిగే ప్రతి స్పందన, ఆలోచనలు వీటిని గూర్చి చెబుతారు. రాస్తారు.

08.LN.06 వివిధ సంవేదనశీల అంశాల (ఉదా– సంస్కృతి సంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు)గురించి తమ మిత్రులు, ఉపాధ్యాయులు మరియు కుటుంబం లోని సభ్యులను ప్రశ్నలు అడుగుతారు. (ఉదా – తమ పరిసరాలలోని వ్యక్తులు పండుగలు జరుపుకొను పద్ధతులపై చర్చించుట.

08.LN.07 వివిధ రకాల సాహిత్యం, ఉదా – కథలు, కవితలు, ఆర్టికల్స్ నివేదికలు, వృత్తాంతాలు, వ్యంగ్య చిత్రాలు, వ్యాసాలు మొదలగు వాటిని సూక్ష్మంగా పఠించి వాటి గురించి నిర్ధారణకు వస్తారు, విశ్లేషిస్తారు, వాటిలోని ముఖ్యాంశాలను శోధిస్తారు.

08.LN.08 చదివిన సాహిత్యంలోని కొత్త పదాలు, జాతీయాలు, సామెతలు, సుభాషితాలు మొదలగువాటిని అర్థం, అవగాహన చేసుకొని ఆస్వాదిస్తారు.

08.LN.09 పాఠ్యాంశాలను అభ్యసించునపుడు అవసరాన్నిబట్టి సహాధ్యాయుడు/ఉపాధ్యాయుల సహాయంతో ఉపయుక్తమైన సందర్భసాహిత్యాలను (నిఘంటువు, విజ్ఞాన సర్వస్వాలు, ఇంటర్‌నెట్) లేక ఇతర పుస్తకాల సహాయం తీసుకొంటారు.

08.LN.10 కథ, కవిత, ప్రకటన మొ.. వివిధ రకాల సాహిత్యాలను చదువుచున్నపుడు వాటిని గూర్చి మౌఖిక, లిఖిత రూపంలో ఆలోచనలను వ్యక్తపరుస్తారు.

08.LN.11 సొంత అనుభవాలు సొంత భాషాశైలిలో రాస్తారు.

## ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు.......

సమర్థులైన భావిపౌరులను తయారు చేయడమే విద్యావ్యవస్థ ముఖ్యోద్దేశ్యము. కావున అట్టి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, దానిని సాధించుటలో భాషకు అపారమైన ప్రాముఖ్యత కలదు. ఏ సమాజ సంస్కృతి అయినా వారి భాషద్వారా ప్రతిబింబిస్తుంది. భాషసంస్కృతులు విడదీయరానివి. సంస్కృతి ద్వారా ప్రాప్తించే విలువలు చక్కని సమాజానికి మూలస్తంభాలు. కావున అట్టి భాషాధ్యయనం ద్వారా విద్యార్థులు, ఆశించిన అధ్యయన ఫలితాలను పొందుట తద్వారా వారి భాషావికాసము జరుగుటపై భాషా ఉపాధ్యాయులు దృష్టిని కేంద్రీకరించవలసి యున్నది.

ప్రస్తుత పాఠ్యపుస్తకము జ్ఞాననిర్మితి సిద్ధాంతము అనుసరించి కృత్య ప్రాధాన్యంగా రూపొందించబడినది. కావున విద్యార్థులను కంఠస్తం నుండి– అవగాహన, అభివ్యక్తీకరణ వైపుకు మరల్చి ఆనందదాయకంగా భాషాధ్యయనం చేయునట్లు తద్వారా ఆర్జించిన భాషాజ్ఞానాన్ని వివిధ సందర్భాలకు, రంగాలకు అన్వయించుకొనే విధంగా తీర్చిదిద్దాలి.

పాఠ్యపుస్తకంలోని పద్యాలు, పాఠాలు, ఇతర అంశాలు వేటిని సాధించుటకు ఉద్దేశింపబడినవో భాషాధ్యయన సామర్థ్యాలు జీవన కౌశల్యాలు, నైతిక మానవీయ విలువలు, శాస్త్రీయ దృక్పథం మొ. గ్రహించి ఆ దృష్టితో బోధనా వ్యూహాలను ఎంపిక చేసుకొని అధ్యాపనం గావించుట ఎంతేని అవసరం.

1. పాఠ్యాంశాలతో అనుసంధానం కలిగిన అంశాలను చర్చించి, తెలుసుకొని ఆ పిదప పాఠంలోకి ప్రవేశించుట ద్వారా విద్యార్థులు ఇనుమడించిన ఉత్సాహంతో, ఉత్కంఠతో పాఠాన్ని చదువుట/వినుట జరుగుతుంది. ఆ సౌలభ్యం కోసం **'నేపథ్యం'** అను శీర్షిక ఇవ్వబడింది. దానిని మీరు, విద్యార్థులు చక్కగా ఉపయోగించుకొనగలరు.

2. సౌలభ్యం కొరకు అచ్చటచ్చట కృత్యాల (స్వరూప) నమూనాలు ఇవ్వడం జరిగింది. కాని ఆవశ్యకతానుసారం పెక్కింటిని రూపొందించుకొనుట, మార్పులు–చేర్పులు చేసికొనుట చేయగలరు.

3. కొత్త, పాతలు మేలు కలయికగా కూర్చబడిన పాఠ్యాంశాలను **ప్రాచీన– ప్రస్తుత** విషయాలతో అనుసంధానం చేస్తూ అదేవిధంగా ఇతర విషయాలతో **సహ సంబంధాన్ని** కూరుస్తూ బోధించినచో పాఠశాలవిద్య విద్యార్థుల మనస్సులో హత్తుకుంటుంది. నిజజీవితంలో ఉపయోగపడుతుంది.

4. పాఠ్యాంశాలు మరియు ఇతర విషయాల గురించి విద్యార్థులు తమ సొంత అభిప్రాయాలు ప్రకటించే అవకాశం కల్పించాలి. వారి భావాలను ఖండించడం, విభేదించడం చేయరాదు. విద్యార్థులు విషయాన్ని బహుకోణాల్లో ఆలోచించి విశ్లేషించేలా అవకాశం కల్పించాలి. ఆ విధంగా సమస్యలను వారే పరిష్కరించుకొని, ఒత్తిడికి లోనుగాకుండునట్లు తర్ఫీదు నివ్వాలి.

5. తెలుగు భాషాసౌందర్యాన్ని, మాధుర్యాన్ని, ఆస్వాదించే ప్రేరణ, భాషలో గమ్మత్తును తెలుసుకొని ఆనందించే ఆవకాశం కల్పించి తద్వారా మాతృభాషపై మమకారం పెంపొందించుట చేయవచ్చు.

6. పఠనం అనేది చక్కని అభిరుచి. దానిని పెంపొందించాలనే దృష్టితో 'గ్రంథాలయ సమయం' అచ్చటచ్చట చేర్చబడింది. అది ప్రత్యక్షంగా తప్పక అమలు జరిగే విధంగా చూడాలి. అందులకుగాను పత్రికల కత్తిరింపులను, అంతర్జాలాన్ని ఉపయోగించుచూ సునాయాసంగా సాధ్యపరచవచ్చు.

# విషయ సూచిక



## పద్యభాగం


| క్రమ సంఖ్య | పాఠం పేరు | రచయిత/కవి పేరు | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | తేనెల తేటల మాటలతో | శ్రీ ఇంద్రగంటి శ్రీకాంత్ శర్మ | 1 |
| 2. | గడ్డిపూలు | శ్రీ కవి కొండల వేంకటరావు | 4 |
| 3. | చెలిమి విలువ | శ్రీ రెడ్డి రాఘవయ్య | 7 |
| 4. | ఇంద్ర ధనుస్సు | కీ.శే. సమతారావు | 12 |
| 5. | నివాళి | కీ.శే. గిడుగు రాజేశ్వరరావు | 15 |
| 6. | శతక పద్యాలు | డా॥ కరుణశ్రీ | 18 |




## గద్యభాగం


| | | | |
|---|---|---|---|
| 1. | ఒత్తిడి తగ్గించుకునే విద్య నేర్చుకోండి | డా॥ బి.వి. పట్టాభిరామ్ | 21 |
| 2. | బావికప్ప–సముద్రపుకప్ప | | 25 |
| 3. | రాఖీ పండుగ | | 28 |
| 4. | వొచ్చినవేంది? పోతున్నవేంది? | శ్రీ పెండెం జగదీశ్వర్ | 31 |
| 5. | సేంద్రియ సేద్యం | డా॥ వి.ఆర్. శర్మ | 34 |
| 6. | చప్పట్లు కొట్టండి | శ్రీ పుట్టగుంట సురేష్ కుమార్ | 37 |
| 7. | సైకిలు (ఆత్మకథ) | | 39 |
| 8. | యే ఆప్ రా బావా ? | | 41 |